విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పారదర్శకతతో సుపరిపాలన: మంత్రి అంబటి రాంబాబు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పారదర్శకతతో సుపరిపాలన: మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అంబటి రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా ఎస్.పి తిరుమలేశ్వర రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి అంబటి రాంబాబు,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయాదీశులకు, అధికారులకు,స్వచ్ఛంద సంస్థలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు జిల్లా ప్రగతిపై ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధులకు వందనాలు తెలిపారు. అమర్ వీరులకు నానివాళులు అర్పిస్తున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర నిర్మాణంలో భాగంగా అభివృద్ధి పథంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి నవరత్నాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతికి వైయస్ఆర్ రైతు భరోసా, వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ, 15 రకాల పింఛన్లు, పేదలందరికీ ఇళ్లు,వైయస్ఆర్.ఆసరా, వైయస్ఆర్. చేయూత, వైయస్ఆర్. జలయజ్ఞం, వైయస్ఆర్. మద్యపాన నిషేధం, అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన పాటు ఇతర సంక్షేమ పథకాలు వైయస్ఆర్. వాహన మిత్ర, వైయస్ఆర్ నేతన్న నేస్తం, వైయస్ఆర్ కాపునేస్తం104,108 అంబులెన్సులు, జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా పథకం, జగనన్న వసతి దీవెన, జగనన్న తోడు, ప్రత్యేక వాహనాల ద్వారా ఇంటింటికి నిత్యావసర సరు కులు పంపిణీ, వైయస్ఆర్ సున్నా వడ్డీ వంటి ఎన్నో పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 15 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించిన కృష్ణపట్నం పోర్ట్ ద్వారా సుమారుగా 7,500 మందికి ప్రత్యక్షంగాను, 20 వేల మందికి పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని గుడ్లూరు మండలంలో 850 ఎకరాల విస్తీర్ణంలో 3,700 కోట్ల రూపాయల వ్యయంతో రామాయపట్నం పోర్ట్ నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. ఈ పోర్ట్ వల్ల సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగాను, 15 వేల మందికి పరోక్షంగాను ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా "వై.యస్.ఆర్. పింఛను కానుక పథకం" కింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 3,07,447 మంది పెన్షన్ దారులకు సంవత్సరానికి ఒక వేయి 425 కోట్ల 26 లక్షల రూపాయల పెన్షన్ నగదును ప్రతి నెల 1వ తేదీనే అందచేస్తున్నట్లు మంత్రి వివరించారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి, జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కరోనా నివారణా కార్యక్రమాలను సమర్ధ వంతంగా అమలుపరచడంలో తమ తోడ్పాటును అందజేస్తున్న గౌరవ పార్లమెంటు సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు, యావన్మంది ప్రజలకు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో సహకరిస్తున్న జిల్లాలోని అధికారులకు, వారి సిబ్బందికి, బ్యాంకు అధికారులకు, జిల్లా అభివృద్ధి సమాచారాన్ని మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య

సమరయోధులు కె.వి చలమయ్యని మంత్రి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్ మెంట్ ఛైర్మన్ నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగర కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ, అడిషనల్ ఎస్.పి లు హిమవతి, జి. శ్రీనివాసరావు, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సుహాసినికి ఉత్తమ ఏఎన్ఎం అవార్డు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని జనతాపేట నార్త్ 22వ వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీ, పుల్లారెడ్డి నగర్ యుపిహెచ్ సి మైనం పాటి సుహాసిని ఉత్తమ ఏఎన్ఎం అవార్డును మంగళవారం అందు కున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కావలి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి ఆర్డీవో వికె.శీనా నాయక్, స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.

వేపినాపి వైద్యాధికారి సూర్యధర్మేంద్రకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-రాపూరు: స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో వెపినాపి వైద్యాధి కారి సూర్య ధర్మేంద్ర ప్రశంసాపత్రం అందు కున్నారు. 2022-23 సంవత్స రం లో ప్రభుత్వ విధులను సమర్థవంతంగా నిర్వ హించినందుకు వారి విశిష్ట సేవలను గుర్తించి భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు చేతులు మీదుగా రాపూరు మండలం వెపినాపి వైద్యాధికారి సూర్య ధర్మేంద్ర ప్రశంసాపత్రం అందుకున్నారు.

మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన శ్రీ సేవ నాదం ట్రస్ట్ వ్యవస్థాపకులు మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డికి స్వాతంత్ర దినోత్సవం నాడు అరుదైన గౌరవం దక్కింది. నెల్లూరు కలెక్టర్ అయన సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అవార్డుకు ఎంపిక చేసారు. మంగళవారం నెల్లూరు పోలీస్ గ్రౌండ్లో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా శ్రీనాథ్ రెడ్డి ఈ ఉత్తమ సేవా పురస్కార జ్ఞాపికను అందుకున్నారు. యువతను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ,నిస్వార్థంగా సేవలు అందించిన, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించిన, పర్యావరణం పరిరక్షణకు కృషి చేసిన , పేదలకు, అనాథలకు అండగా నిలుస్తున్న దాత శ్రీనాథ్ రెడ్డికి ఈ అవార్డు రావడం చాలా సంతోష కరమైన విషయం అని మనుబోలు యువత, గ్రామస్థులు తెలిపారు.

వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెప

విశాలాంధ్ర -లింగసముద్రం తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దార్ మస్తాన్ వలి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శేషుబాబు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. లింగసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యాంకులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆయా కార్యాలయాల అధికారులు ఉద్యోగులు ఆవిష్కరించే గౌరవ వందనం చేశారు. మండల పరిధిలో ఆ మొగిలిచర్ల పెదపవని చిన్న పావని వీరరాఘవని కోట, అంగిరేకులపాడు, తిమ్మారెడ్డి పాలెం, ఎల్లారెడ్డి పాలెం , విశ్వనాథపురం, మాలకొండ నాయన పాలెం తదితర గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.

టీడీపీ కార్యాలయంలో: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందు గా మహాత్మా గాంధీకి పూల మాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాల్ రావు, మండల ప్రధాన కార్య దర్శి పూరిమిట్ల మాల్యాద్రి,మండల తెలుగు రైతు అధ్యక్షులు మద్దెల రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు. గాలంకి ప్రసాద్, మం డల ఉపాధ్యక్షుడు నారి బోయిననారాయణ, ముల్ల పాటి మహే ష్, జంపాలకృష్ణయ్య, తాళ్లూరి ముసలయ్య, ఎం సుధా క ర్, కిలారి కొండయ్య, గొల్ల పల్లివెంకటేశ్వర్లు, అంగులూరి కొండయ్య, బోడే సురేష్,బి. కొండపు నాయుడు, ఉన్నం రమేష్, బొల్లినేని రమణయ్య, మాధవరావు ,అల్లం సుబ్బారావ , రాజారపుమాల కొండయ్య, కామినేని ప్రసాదు, అడపా నరసయ్య, బొజ్జ శ్రీనివాసులు, ఉప్పు శ్రీనివాసులు, చింత దేవదాస్, కామేపల్లి మధుసూదన్ రావు, దార్లమధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కాకుటూరు విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ప్రాంగణంలో నేడు 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్క రించుకొని విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్యజి యం సుందరవల్లి జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. వివిస్ యూ ఇంటర్ కాలేజీ ఆటల పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించి,కళాశాల కీర్తిని నిలబె దుతున్నారన్నారు. విశ్వవిద్యాలయ యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ముగ్గురికి జిల్లా ప్రశంసా పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆర్ రామచంద్రా రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబు, భోదన, బోధనే తర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మొదలైన పీర్ల పండుగ వేడుకలు

బంధు మిత్రులతో కళకళ

విశాలాంధ్ర -వరికుంటపాడు: మండలంలోని విరువూరు గ్రామంలో రకరకాల కారణాలతో పీర్ల పండుగ జరుగుతుందా? లేదో అనే సందిగ్ధం నెలకొన్న సమయంలో రాజకీయ నాయకులు పోలీసు ఉన్నతాధికారుల చొరవతో ఎట్టకేలకు పీర్ల పండుగ వేడుకలు ప్రారంభం అయ్యాయి. సోమవారం సాయంత్రం నుంచి మొదలైన ఈ వేడుకలు గురువారంతో పూర్తవుతాయని గ్రామస్తుల తెలిపారు. పీర్ల పండుగ వేడుకలో రెండవ రోజైనా మంగళవారం విరువూరు గ్రామ నివాసి ప్రస్తుతం కోవూరులో నివాసం ఉంటున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ పఠాన్ మహబూబ్ బాషా , హమీద్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో మొగల్ జాన్ బాషా, మున్ని పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

తోపుగుంట విఏఏ కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర- కలువాయి : మండలంలోని తోపుగుంట రైతు భరోసా కేంద్రం లో విఏఏ గా విధులు నిర్వహిస్తున్న సన్నపనేని శ్రీనివాసులు కు ఆగస్ట్ 15 న ఉత్తమ విఏఏ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా మంగళవారం అవార్డును అందుకున్నారు. రైతు భరోసా కేంద్రం లో చేసిన సేవలకు ఈ అవార్డు అందుకున్నారు. ఏవో ప్రతాప్, హెచ్వో మిథిలా, విఏఏ లు,విహెచ్ఏలు, రైతు లు, తదితరులు అభినందించారు.

ఘనంగా మువ్వన్నెల జెండా రెపరెపలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని అన్ని ప్రభుత్వ కార్యా లయాలు, కేంద్రప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, సచివాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ పసుపులేటి హేమంత కుమార్ జాతీయపతాకాన్నిఎగురవేయగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవోవెంకట సుబ్బారావుతో కలిసి జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన ఎంపీపీ మేకల సుజాత జెండా వందనం చేశారు. బిట్రగుంట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శేఖర్ బాబు జెండా ఎగురవేశారు. బిట్రగుంట జూనియర్ కళాశాల బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు రైల్వేస్టేషన్ పోస్ట్ ఆఫీస్ పలు ప్రైవేటు రంగ సంస్థల అధినేతలు వారి వారి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

విశాలాంధ్ర-రాపూరు:పెనుశిలలక్ష్మీనరసిం హస్వామివారి దేవస్థానంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సం దర్భంగా ఉదయం 8 గంటలకు పెంచలకోన క్షేత్ర అసిస్టెంట్ కమిషనర్, కార్య నిర్వహణాధికారి కార్యాలయం లో కోవూరు జనార్దనరెడ్డి త్రివర్ణ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సీతారామ య్య స్వామి,అర్చకులు దేవస్థా న సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్ బాబు, మండల పరిషత్ అధ్యక్షులు జి వెంకట రమణయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆదిలక్ష్మి, సంఘమిత్ర కార్యాలయంలో ఏపిఎం శ్రీధర్, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కమ్మవారిపాలెం సచివాలయ ప్రాంగణంలో సర్పంచ్ సతీష్ బాబు, కేశవరం పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ గిరిజన కాలనీలో సర్పంచ్ రావిప్రసాద్, బ్రాహ్మణక్రాక శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో మారెళ్ళ బ్రహ్మారెడ్డి లు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. జలదంకి తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలదంకి వైసీపీ నేత తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు, సర్పంచ్ చలంచర్ల అనురాధ, వీఆర్వోలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: మండలంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక సబ్ సివిల్ కోర్టు ఆవరణంలో జడ్జి అంజయ్య తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీష్ బాబు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో జడ్పిటిసి మోడీ రామాంజనేయులు అటవీ శాఖ కార్యాలయంలో అటవీ రేంజ్ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, సీఐ కార్యాలయంలో సీఐ గిరిబాబు సబ్ రిజిస్టర్ శకునాలపల్లి సచివాలయంలో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి ఉదయగిరి సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, బండగానిపల్లి సర్పంచ్ లక్కు రమణమ్మ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలు సచివాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి త్యాగమూర్తుల త్యాగ ఫలాలను పలువురు కొనియాడి వారి త్యాగాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని యువతకు విద్యార్థులకు ముందుకు సాగాలని కొనియాడారు. అనంతరం విధి నిర్వహణలో ప్రజలకు సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రజాప్రతినిధులు అధికారులు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి ఎంపీటీసీలు గొల్లపల్లి తిరుపతయ్య సుభాహన్ మండల కో ఆప్షన్ సుభాని కార్యదర్శి కరీముల్లా షరీఫ్ అన్ని శాఖల సిబ్బంది ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: మండలంలోని పలుకూరు గ్రామంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ వీరమల్లు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నాయకులు రవిచంద్ర, రావి వెంకటేశ్వర్లు, చవిడిబోయిన వెంకటకృష్ణ, చుండూరి శ్రీనివాసులు, ముచ్చు వేణు, దామ రాం బాబు, పసుపులేటి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు, నెల్లూరు పార్లమెంటు మహిళ అధికార ప్రతినిధి పార్టీ బత్తిన ఆదెమ్మ పాల్గొన్నారు.

సర్పంచ్ ని పరామర్శించిన ఎంపీపీ

విశాలాంధ్ర-అనుమసముద్రం పేట: ఏ ఎస్ పేట మండలం అనుముసముద్రం పంచాయతీ సర్పంచ్ కు దారి హజరత్ అమ్మను ఎంపీపీ బి పద్మజా రెడ్డి పరామర్శించారు. హజరత్ అమ్మ ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. అనుమ సముద్రం లోని ఆమె స్వగృహంలో ఉన్న సర్పంచిని ఎంపీపీతోపాటు ఎంపీడీవో ఎం భాస్కర్ ఈ ఓపిఆర్డి ఎస్ దాని భాష ఎయిడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెలగపాటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది పరామర్శిం చారు. త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో పునరంకితం కావాలని కో రారు.

రాళ్లపాడు ప్రాజెక్ట్ రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర-లింగసముద్రం :రాళ్లపాడు ప్రాజెక్ట్ రైతులకు న్యాయం జరిగేంత వరకు మా పోరాటం ఆగదు అని అఖిల పక్ష రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నియోజక వర్గంలోని గుళ్లపాలెం, దారకానిపాడు, పురేటిపల్లి, చెంచురెడ్డిపాలెం బసిరెడ్డిపాలెం గ్రామాల మీదుగా రాళ్లపాడు ప్రాజెక్ట్ వరకు అఖిలపక్ష రైతు సంఘం తరపున పాదయాత్రను మంగళవారం కొన సాగించి రైతులు పడుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాళ్లపాడు రిజర్వాయర్ ప్రాజెక్టు కింద దాదాపు 20వేల ఎకరాలు ఉన్నాయని దానికి సంబంధించిన రైతులు సరైన సమయానికి నీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. పాదయాత్ర సమయంలో ఒక్కొక్క గ్రామం వద్ద రైతులు తమ సమస్యలు వివరిస్తుంటే ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తుందని వారు అన్నారు. పొలాలకు అందాల్సిన నీటిలో చేపలను వేసి రాళ్లపాడు రిజర్వాయర్ను చేపల చెరువుగా మార్చి ప్రైవేటు వ్యక్తులు లాభాలను గడిస్తుంటే అడ్డుకోవలసిన నాయకులు, అధికారులు మౌనం వహించటమెనక మర్మమేమిటో అర్థం కాని ప్రశ్నగా ఉందని వారు ఆరోపించారు. వెలుగొండ ప్రాజెక్టు నుండి రావాల్సిన నీరు రాళ్లపాడు ప్రాజెక్టుకి అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. రాళ్లపాడు నుండి దిగువ ఉన్న కాలవల ద్వారా నీటిని పొలాలకు అందించాలంటే కాలవల వెంబట చుట్టూ పెరిగిన చిల్ల చెట్లను కాలవలో పూడికలను తీసి పొలాలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని పారుకోరారు రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే రైతులందరం కలిసి కార్యాచరణ రూపొందించుకొని పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాలపాడు పరిరక్షణ సమితి నాయకులు కాకుమాని మాధవరావు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద మోహన్, కాంగ్రెస్ పార్టీ కందుకూరు పట్టణ అధ్యక్షుడు, పీసీసీ డెలిగేట్ నెంబర్ సి.హెచ్. నరేష్ రాళ్లపాడు పరిరక్షణ సమితి నాయకులు దగ్గుమాటి మహేంద్ర, షేక్ జిలాని, సోమినేని రాము, బొబ్బూరి నాగేశ్వరరావు, నంబూరు సుధాకర్ రావు, అల్లం మధుబాబు, జిల్లెలమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చెర్లోపల్లి ఎనిమిదో వార్డు ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాసులు

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలంలోనిచెర్లోపల్లి ఎనిమిదో వార్డ్ మెంబర్గా ఈనాడు ఏజెంట్ మల్లూరు శ్రీనివాసులు ఏకగ్రీవ ఎంపికయ్యారు. మండలంలోని మనుబోలు బండేపల్లి చెర్లోపల్లి మడమనూరుకు చెందిన నాలుగు వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మనుబోలు4. బండేపల్లి 3,మడమనూరు 7,వార్డుకు ఈ నెల 19వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు కు ప్రెషర్ కుక్కర్ గౌన్ గుర్తులు కేటాయించివైస్సార్సీపీ, టీడీపీ ప్రచారంలో మమ్మురంగా ఉన్న సంగతి తెలిసిందే.ఈ నేపద్యంలో చెర్లోపల్లి 8.వార్డులో టిడిపి వార్డు మెంబర్ చిలకూరు మోహన్ రెడ్డి రాజీనామ చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఇందులో భాగంగా మనుబోలు పంచాయతీ కార్యాలయంలో10.8.2023 చెర్లోపల్లి ఎనిమిదో వార్డుకి మల్లూరు శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేశారు. మల్లూరు శ్రీనివాసులు ఆరు నెలల క్రితం టిడిపిలో కొనసాగారు. ఇప్పుడు వైఎస్ఆర్సిపి లోకి రావడం ఎనిమిదవ వార్డులో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. తెలుగుదేశం పార్టీకి చెందిన ఎవరు పోటీ పెట్టకపోవడం శ్రీనివాసులకు ఏకగ్రీవంగా ఎన్నికల అధికారి సోమవారం ప్రకటించి డిక్లరేషన్ అందజేశారు. అనుహ్యంగా మల్లూరు శ్రీనివాసులు ఈనాడు ఏజెంట్ వార్డు మెంబర్ కావడం పట్ల ఆ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

విరాళం ఇచ్చిన వారికి అభినందనలు

విశాలాంధ్ర- కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురం లో వెలసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి భక్తులు చందాల రూపన 25 లక్షల రూపాయలు ఎండోమెంట్ కు జమ చేసిన విషయం విదితమే ఈ విషయంపై ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి. రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకొని ఎండోమెంట్ ద్వారా మరో 50 లక్షలు సాంక్షన్ చేయించడం పై దేవాలయ సమీప గ్రామస్తులు భక్తులు చందా దారులు వైసీపీ నేతలు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ చిమిలి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేకపాటి. రాజగోపాల్ రెడ్డి చొరవతో దేవాలయం పునర్నిర్మాణం కావడం జరుగుతుందన్నారు ఆయనకు కొండాపురం మండల వాసులు రుణపడి ఉంటారన్నారు వచ్చే ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకు తీరుతామన్నారు ఈ కార్యక్రమంలో చిమిలి. మాల్యాద్రి ,చిమ్మిలి. రామ్మూర్తి, పాడిపండ్ల .నరసింహం, వట్టిగుంట పెరుమల నాయుడు వట్టిగుంట .బాలచంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు

ఏపిఎం లలిత రెడ్డికి ది బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు

- వైసీపీ నాయకుల ప్రశంసలు

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చి మండలంలో వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏపిఏమ్ లలిత రెడ్డి కి ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ హరినారాయణన్ సమక్షంలో జిల్లా ఇంచార్జ్ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చేతులు మీదుగా ది బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు, మండల అధ్యక్షులు చెర్లో సతిష్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు. ఇలాంటి అవార్డులు మున్ముందు ఎన్నో తీసుకోవాలని మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వీరికి కార్యాలయ అధికారులు , సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాలు, ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాలలో, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, యంపిడిఓ కార్యా లయం, మండల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, పశువైద్యశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, సచి వాలయాలు, పోలీస్ స్టేషన్, కరెంట్ సబ్ స్టేషన్ లలో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో జాతీయ జెండాను ప్రజాప్రతినిధులు,అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జాతీయ జండాను ప్రజా ప్రతి నిధులు, అధికారులు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొడ్డు అనురాధ ,తహశీల్దార్ షైక్ హుసియన్, ఎంపీడీఓ బ్రహ్మయ్య , ఎస్. ఐ షైక్ ఖాజావలీ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పా ల్గొన్నారు.

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల వ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ గంగవరపు లక్ష్మిదేవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. తదనంతరం అధికారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.అలాగే తహసీల్దార్ కార్యా లయం ఎదుట తహశీల్దార్ ఆనంద రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆనందరావు కార్యాలయ సిబ్బంది కి డైరీ లు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి, ఎంపీడీఓ మస్తాన్ ఖాన్, ఆర్ ఐ సురేంద్ర, మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండ లంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పలుచోట్ల ఘనంగా నిర్వ హించారు. మండల పరిషత్ కార్యా లయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ జాతీ య పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రత్యూష, ఎంఈఓ లు మధుసూదన్, హేమ సుందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తాళ్లపూడి సచివాలయం వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని సర్పంచ్ మెట్ట వింధ్యారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు అయి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి షీల్డ్ ను సర్పంచి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ కృష్ణారెడ్డి, ఎండిఓ ప్రత్యూష, సచివాలయ కార్యదర్శి రాజేష్, ఎంపీపీ గండవరపు సుగుణ, ఉపసర్పంచ్ అల్లంపాటి గోపాల్, సచివాలయ గృహసారథులు హరికృష్ణ, మామిడిపూడి సర్పంచ్ మస్తానమ్మ, మామిడిపూడి నాయకులు పద్మనాభ రెడ్డి, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు. ముత్తుకూరు సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బూదూరు లక్ష్మి జాతీయ పతాక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత రెడ్డి, వైసిపి నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, సచివాలయ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. పొలం రాజు గుంట పంచాయతీ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో సర్పంచి దువ్వూరు హారిక రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కోదండరామిరెడ్డి, సుధీర్, వాలంటీర్లు పాల్గొన్నారు. నేలటూరు వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కనకయ్య జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, కోటారెడ్డి, గిరిధర్ రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు. ముసునూరు వారి పాలెం సచివాలయం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ముసుకూరు జనార్దన్ రెడ్డి జాతీయ పతాకన్నా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కార్యదర్శి హరికృష్ణ, సచివాలయ గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు. మండ లంలోని పలు పంచాయతీలలో కూడా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ సుధీర్ బాబుకు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర- కలువాయి : జిల్లా సమగ్ర శిక్షలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న జి. సుధీర్ బాబు సమగ్ర శిక్ష మరియు మండల విద్యాశాఖ అధికారిగా విశిష్ట సేవలో అందించినందుకు గాను జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు చేతులమీదుగా అవార్డు అందు కున్నారు. కలువాయి, పొదలకూరు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసిన కాలంలో సుధీర్ బాబు పేద విద్యార్థులకు విద్యను అందించడంలో ఈయన పాత్ర చాలా ప్రముఖంగా ఉంది.. చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించి సొంత నిధులు, దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాలలోని అందరి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం. కొన్ని పాఠశాలను సొంత ఖర్చులతో పాఠశాల రూపురేఖలు మార్చడంలోనూ కొన్ని పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టించి అందించడంలోనూ కలువాయ మరియు పొదలకూరు మండల విద్యా వనరుల కేంద్రాలను సుందన వనముగా తయారు చేయడంలో ఈయన కృషి ఎంతో విలువైనది కాబట్టి ఈ అవార్డును అందుకున్నారని కలువాయి మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్పి బృందం మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది , ఏఎంఓ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాపూరు పట్టణంలోని జెమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు జెండా వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. మండలం లోని బొజ్జన పల్లి గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హజరత్తయ్య ఆధ్వర్యంలో పాఠశాల తల్లి దండ్రుల కమిటీ సభ్యులు గోపి దాసు, లక్ష్మీ ప్రసన్న త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఏటూరి నాగ భూషణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే.హజరత్తయ్య, సహోపా ధ్యాయులు ఎం.వరప్రసాద్ గుప్తా విద్యార్థిని విద్యార్థులు జెండా వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. మండలంలోని సిద్దవరం మెయిన్ ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలు సయ్యద్ షకీలా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంచం పెంచలయ్య త్రివర్ణ పతాకం ఎగురవేశారు. పాల్గొన్న మాజీ సర్పంచ్ కయ్యూరి మొరళీమోహన్ రెడ్డి, మండల వైసిపి నాయకులు మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సన్ను బోయిన గంగాధర్, విద్యార్థిని విద్యార్థులు జెండా వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు. సోమవారం పిల్లలకు జరిగిన ఆటల పోటీల విజేతలకు సర్పంచ్ కుంచం పెంచలయ్య, ప్రధానోపాధ్యాయని షకీలా బహు మతులు అందించి స్వీట్లు పంచి పెట్టారు. రాపూరు లోని గ్రంథాలయంలో గ్రంథాలయం ఇన్‌చార్జి ధనమ్మ ఆధ్వర్యంలో మండలం వైసీపీ నాయకులు బొజ్జనపల్లి పుట్టం రెడ్డి కృష్ణారెడ్డి జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేశారు. గ్రంథాలయ సహాయకులు వేంకటేశ్వర్లు, పాఠకులు జెండా వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని టీడీపీ కార్యాలయంలో77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలవరం రెడ్డి దినేష్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వీట్లు తినిపించుకొని స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం నందమూరి తారకరామారావు, గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొలం రెడ్డి దినేష్ రెడ్డి. మాట్లాడుతూ దేశాన్ని బ్రిటీష్ వారు 200 ఏళ్లు పాటించి అపార సంపదను దోచుకెళ్లారని ఆరోపించారు. ప్రజలందరూ ఏకమై స్వాతంత్ర సమర యోధుల ప్రాణ త్యాగాలతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించుకున్నామని చెప్పారు. అయితే ఆంధ్ర రాష్ట్రంలో బ్రిటీషు పాలనకంటే అధ్వానమైన పాలనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకి పంపించే దుర్మార్గపు పాలన సాగుంఎందన్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు స్వాతంత్రం రాబోతోందని తెలిపారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్ కళ్యాణ్ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌యు శేషయ్య, భక్తుల హరికృష్ణ, దుగ్గిశెట్టి హరినాథ్, మొత్తం జాబ్స్ అధినేత పురుషోత్తం, తాళ్ల స్వామి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శివకృష్ణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మాధవ రావు, రాజగోపాల్ రెడ్డి , కమలాకర్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ రవికుమార్, వెలుగు కార్యాలయంలో ఏపిఎం వనజాక్షి సచివాలయాలం(2) వద్ద మనుబోలు వైస్ సర్పంచ్ జె సి ఎస్ కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గుండాల వజ్రమ్మ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వజ్రమ్మ,జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి ఎంఈఓ శేషాద్రి వాసు పంద్రాగస్టు ప్రాధాన్యతను స్వాతంత్ర దినోత్సవ వేడుకల గురించి మాట్లాడారు. ఏడబ్ల్యు స్కూలుకు చెందిన విద్యార్థులు భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు భరతమాత వేషధారణలో పంద్రాగస్టు వేడుకలకు పాల్గొనడం విశేషం. హై స్కూల్ విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. మండలంలోని పిడూరుపాలెం వైసిపి నాయకులు ఏడం మల్లికార్జున్ రెడ్డి, కటువపల్లి నాయకులు గుండాల ఆదినారాయణ కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణు గోపాల్, చందులూరు శ్రీనివాసులు, పవన్ ,చెరుకుముడి సచివాలయంలో సర్పంచ్ శుభ రత్నమ్మ సెక్రెటరీ మంజుల ,వైసీపీ నాయకులు కరీముల్లా77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె. పద్మమ్మ, వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకట రమణారెడ్డి ,చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి నెట్ కాఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్. వైసీపీ నాయకులు ముంగర రవీందర్ రెడ్డి, అనమాల ప్రభాకర్ రెడ్డి, ఎంఈఓ రమేష్ కుమార్, పంచాయతీ విస్తరణ అధికారి జివిఎస్ యు ప్రసాద్, సూపరింటెండెంట్ రవికుమార్, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది , డిప్యూటీ తహశీల్దారు శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ శివప్రసాద్, వీఆర్వోలు నాగార్జున రెడ్డి, అఖిల్ ,సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు , బుజ్జియ్య, వెంకయ్య , సీనియర్ అసిస్టెంట్ అమీర్ బాషా, సచివాలయం సర్వేయర్లు మధు ,శివ, వంశి పాల్గొన్నారు.



విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితంగా స్వాతంత్రం వచ్చిందని దేశం కోసం పోరాడిన ప్రతి వ్యక్తిని గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ ఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి తెలిపారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏఎస్‌పేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఉన్నత పాఠశాలలో సచివాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో ఎంపీపీ పద్మజా రెడ్డి జెండా ఎగురవేశారు. ఘనంగా జెండా వందనం చేశారు. ఎస్ఐ నరేష్ , ఎంపీడీవో ఎం భాస్కర్, తహశీల్దారు రమణారావు వారి సందేశం వినిపించారు. ఈ కార్యక్ర మంలో పిఓపిఆర్డి ఎస్ దాని భాష, విద్యాశాఖ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ఏపీవో నారాయణ, హెడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెలగపాటి వెంకటేశ్వర్లు, పరిపాలనాధికారి శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కందుకూరు పట్టణంలో మునిసిపల్ కార్యా లయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి జాతీయ పతాకం ఎగుర వేసి జెండా వందనం చేసి నియో జకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ ప్రతీ స్వాతంత్ర్య సమరయోధుల ప్రతీ రక్తపు చుక్క తెల్ల దొరల చెర నుండి విడిపించడానికి పోరాడిందన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులను గుర్తు చేశారు. వారి బాటలో నడిచి ఈ దేశాన్ని ప్రగతి బాటలో, అభివృద్ధి దిశలో నడుపుదామన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: మండలంలో 77 వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తానంచర్లలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాపూరు మండల టీడీపీ ఆధ్వరంలో రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందోలు వెంకటేశ్వల రెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వల శివరామకృష్ణ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. టీడీపీ తరపున ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పచ్చిగల్ల రత్నయ్య, రాపూరు మండల మహిళా అధ్యక్షు రాలు సిహెచ్ రమణమ్మ, తానం చర్ల గ్రామ టిడిపి అధ్యక్షులు సర్వేపల్లి కోటయ్య, మాజీ ఎంపీపీ పాండ్ర చంద్రశేఖర్, కంబాల పల్లి పంచాయతీ కోఆర్డినేటర్ బక్క శంకర్, తానంచర్ల బూత్ కన్వీనర్ జనార్ధన్, సంక్రాంతి పల్లి బూత్ కన్వీనర్ స ర్వేపల్లి అజయ్‌కుమార్, బొజ్జన పల్లి బూత్ కన్వీనర్ టి.చంద్ర, టిడిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరిం చుకొని నెల్లూరు జిల్లా జనసేన కార్యాలయం లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా వంగ మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేస్తున్నానని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశ ఖ్యాతిని నలుమూలల చాటాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు దేశభక్తితో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, నగర నాయకులు, జిల్లా నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మ వారి ఆలయంలో మంగళ వారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మెన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు , పాలక మండలి సభ్యులు గుమ్మా రఘు రామయ్య , అలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు మిఠాయిలు, స్వీట్లు, బిస్కట్లు, పులిహోర, పొంగలి పంపిణీ చేశారు. నంది కేశ్వర కూచిపూడి కళా క్షేత్రం, నెల్లూరు వారు ప్రత్యేక నృత్య ప్రదర్శన చేశారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వాతంత్య దినోత్సవ సందర్భంగా కోవూరు టిడిపి కార్యాలయంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ప్రాణత్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. నేటి యువతలో చాలా మందికి దేశం కోసం కేంద్ర ప్రభుత్వం స్వాతంత్య నాటి పోరాటాలు గురించి నేటి యువతకు తెలిచే విధంగా కార్యక్రమాలు రూపొందించి యువతలో స్ఫూర్తి నింపాలని, గత 76 సంవత్సరాలుగా దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇంకా చాలా అభివృద్ధి జరగాల్సి వుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా ఇంకా కొన్ని ప్రాంతాలలో కొన్ని దురదృష్టకర సంఘటనలు జరుగు తు న్నాయన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై, ప్రజలపై ఉందని ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నదుల రవికుమార్, కలికి సత్యనారాయణరెడ్డి, ఇంటూరు విజయ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్

ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. స్థానిక సుబేదార్ పేటలోని ఆ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను కిషోర్ ఎగుర వేశారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నున్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు మరవలేనివని ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కోటేశ్వరరావు, మెంబరు బాలసుధ, సీనియర్ అసిస్టెంట్ అమీర్ జాన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి: కావలి పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనేకమంది మహానుభావుల త్యాగఫలం మనకు స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే తెలిపారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, దామిశెట్టి సుదీర్ నాయుడు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్ పాల్గొన్నారు.



శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ ఉన్నత పాఠశాల లో: కావలి పట్టణ వెంగళరావు లోని శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్ గోళ్ళ అమరజ్యోతి జాతీయ జెండాను ఎగురవేశారు. తదుపరి పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మెన్ సయ్యద్. ఘనీబాషా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంతో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చినదని, ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్. ఎం. సయ్యద్. హయ్యుల్ హయ్యుమ్, పేరెంట్స్ కమిటీ చైర్మెన్ గోళ్ళ. అమరజ్యోతి, వైస్ చైర్మెన్ సయ్యద్. ఘనీబాషా, ఉపాధ్యాయులు టి.కొండారెడ్డి, అంజాద్ అలీ, షేక్. సాబీరా విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆకట్టుకున్న డిజిటల్ ఇండియా సెల్ఫీ బూత్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార కార్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో నెల్లూరులోని ఎంజిబి మాల్ లో డిజిటల్ ఇండియా ప్రచార సెల్ఫీ బూత్ ను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాల్ కు విచ్చేసిన వారంతా మోడీ గారి బొమ్మతో డిజిటల్ ఇండియా స్టాల్ లో ఫొటోలు దిగడానికి ఆసక్తి చూపారు. ఈనెల 17 వరకు ఎంజిబి మాల్ లో ఈ స్టాల్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రతి ఒక్కరూ మోడీ ప్రతిమతో ఫోటో దిగే ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి కోరారు.

స్వాతంత్ర్రం కోసం అసువులు బాసిన మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యత

- కలెక్టర్ హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన మహనీయులను స్మరించుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ ఎం హరి నారాయ ణన్ పేర్కొన్నారు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వయంగా చిన్నారులకు చాక్లెట్స్ పంచిపెట్టారు. పోలీస్ అధికారులచే గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబ సభ్యులకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేశ ప్రజలను నిరంతరం కంటికి రెప్పలా కాపాడుతున్న త్రివిధ దళాలైన ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్సు లో పనిచేస్తున్న వారికి, జిల్లా ప్రజానీకానికి, ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అందజేస్తున్నా మన్నారు. దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన మహామహులను స్మరించుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోనంకి కుర్మనాథ్, డి ఆర్ ఓ వెంకట నారాయణమ్మ, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, డిఆర్‌డిఎ పీడీ సాంబశివ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ షఫీ మాలిక్, కలెక్టరేట్ లోని వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

దేశ సమగ్రత కోసం యువత పిడికిలి బిగించాలి

సీపీఐ నెల్లూరు నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం వద్ద మంగళవారం జాతీయ జెండాను నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల క్రితమే మన భవితవ్యం గురించిన గమ్యస్థానాన్ని చేరుకొని తీరాలని మనం నిర్ణయించామని, మన ఈ నిర్ణయాన్ని పూర్తిగా, కూలంకషంగా సాధించే సమయం ఇప్పుడు ఆసన్నమైందన్నారు. అర్ధరాత్రి పన్నెండు గంటలు కొట్టగానే, ప్రపంచమంతా నిద్రాదేవి ఒడిలో పారవశ్యం చెందివున్న సమయాన, భారతదేశం, పునరుజ్జీవంతో, స్వేచ్ఛగా స్వతంత్రదేశంగా ఆవిర్భవిస్తుందని, ఆనాడు స్వాతంత్ర్యం గురించి నెహ్రూ అన్న మాటలని, డెబ్బై ఏడు సంవత్సరాల అనంతరం నేడు మనదేశం అనేక విజయాలు, అభివృద్ధి సాధించిందని, అదే సమయంలో, సంస్కరణలు ఆరంభమైన ఈ మూడు దశాబ్దాల్లో అసమానతలు విపరీతంగా పెరిగాయన్నారు. బిలియనీర్ల సంపద అమాంతంగా పెరిగిపోతోందని దిగువన ఉన్న వారి సంపద తగ్గిపోతోందన్నారు. దేశంలో 2022నాటికి బిలియనీర్ల సంఖ్య 166కు చేరింద న్నారు. రష్యా తర్వాత ఎక్కువ మంది బిలీయనీర్స్ ఇండియాలోనే వున్నారన్నారు. ఆక్స్‌ఫామ్ 2017లో విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం, 77 శాతం జాతీయ సంపద, పైనున్న పది శాతం చేతిలో కేంద్రీకృతమై ఉందన్నారు. టాప్ ఒక్క శాతం చేతిలోనే 58 శాతం సంపద ఉందని, బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టాము కానీ మన పాల కులు అధికారంలోకి రాగానే బ్రిటీష్ వారికంటే ఘోరమైన విధంగా ప్రజలను దోచుకుని , మన సంపదను తీసుకెళ్లి పరాయి దేశాలలో దాచుకుని వారు విలాసవంతమైన జీవితాలను అనుభవిస్తున్నారన్నారు. ముఖ్యం గా బీజేపీ అధికారంలోకి వచ్చాక మరీ విపరీతంగా దేశాన్ని దోచేసి గుజరాత్ వ్యాపారస్తుల ఆస్తులు అమాంతంగా పెంచే పనిలో ఉన్నారన్నారు. మరో వైపు కులాలు , మతాలు మధ్య వైర్యం సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతున్నారు. ప్రజలు ఇవేమి గమనించకుండా , సోషల్ మీడియాను , మీడియాను , పత్రికల యాజమాన్యాన్ని భయపెట్టి వారికి అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నారు. ప్రభుత్వం అధికా రాన్ని దుర్వినియోగం చేస్తూ దేశాన్ని వందేళ్లు వెనక్కు తీసుకుని వెళ్లిపో యారని తెలిపారు. మహిళలను బహిరంగంగా నగ్నంగా ఊరేగించి నడిరోడ్డుమీద వివస్త్రలను చేసినా దేశ ప్రధాని కనీసం విచారణ వ్యక్తం చేయక పోవడం నిజంగా మన దేశ ప్రజలందరం ఇలాంటి ప్రధాని మనల్ని పాలిస్తున్నందుకు సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. ఈ తరుణంలో యువత వారి వ్యక్తిగత దైనందిక చర్యలు మాత్రమే కాకుండా , దేశ రాజకీయాలను అధ్యయనం చేయాలి, సమర్ధవంతమైన నాయకులను చట్టసభలకు పంపాలని, పూర్వీకులు మనకు అందించిన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకో వా లన్నారు. దేశ సమగ్రతకు యువత నడుంబిగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, రైతు సంఘం జిల్లా కన్వీనర్ షానవాజ్ , ఏఐటీయుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి జిలానీ ఖాన్, శంకర్ కిషోర్, జిల్లా సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్ర, ఆదినారాయణ, మున్నా షేక్ ముక్తియార్ , వి.రామరాజు, పి.లీలా మోహ న్ , కె.సతీష్, మున్నా, స్టాలిన్ , ప్రత్యూష్ , సుబ్బరాయుడు, మురళి పాల్గొన్నారు.

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ని కలిసిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నెల్లూరు జిల్లా కు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబుని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

విశాలాంధ్ర-వలేటీవారిపాలెం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, సచి వా లయాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. మంగళ వారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, యంపిడి ఓ కార్యాలయం, వైయస్సార్ క్రాంతి పథకం కార్యా లయం, మండల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, పశువైద్యశాల, చుండి ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, మండలం లోని సచివాలయాలు, పోలీస్ స్టేషన్, కరెంట్ సబ్ స్టేషన్ లలో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో జాతీయ జండాను ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పానుగోటి మౌనిక, ఎంపీడీఓ రఫిక్ అహ్మద్,తహశీల్దార్ సుందరమ్మ,పశువైద్యశాల ఏడి కె.వి.బ్రహ్మయ్య,ఎస్ ఐ బాలు మహేంద్ర నాయక్,చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్,కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధిని, విద్యుత్ ఏ ఈ మధుబాబు,ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది,సర్పంచ్ లు ఇరుపని సతీష్,యాళ్ల సుబ్బరాజ్యం, దేగా వెంకటేశ్వర్లు, చెన్నెబోయిన ఓబులు కొండయ్య, సాదు శ్రీలత, పారాబత్తిన కొండమ్మ, అనుమోలు అమరేశ్వరి, వింజం వెంకటేశ్వర్లు, మన్నం వెంగమ్మ, సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వెలుగు సీసీలు, ఏఎన్ఎంలు, ఆచాలు, వలంటీర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు ప్రజలకు అందించటంలో పాలకులు విఫలమయ్యారని, దేశంలో బిజెపి మతోన్మాదం, హింస, దౌర్జన్య చర్యలు పెరిగిపోతున్నా యన్నారు. రాజ్యాంగ విచ్ఛిన్నానికి నేటి పాలకులు ప్రయత్ని స్తున్నారని, దేశాన్ని కార్పొరేట్ శక్తలకు దారాదత్తం చేసి, బడుగు బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. అప్రజాస్వామిక, నిరంకుశ బిజెపి ప్రభుత్వన్ని గద్దె దించాలన్నారు. రైతు వ్యతిరేఖ చట్టాలు తెచ్చి రైతులను అదోగతి పాలు చేసింద న్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ పాత్ర మరువ లేదన్నారు. దేశాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ప్రజలందరు ఐక్యమై పోరాటలు చేయవలసిన సమయం అసన్నమైందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, సహాయ కార్యదర్శి బోస్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లి అంకయ్య, కిషోర్, నరసింహరావు, నారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి: 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ రక్తదాన కేంద్రం లో జాతీయ పతాకాన్ని ఆర్డీవో వికె శీనానాయక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రెడ్ క్రాస్ సభ్యులను అభినందించారు. నిర్మాణంలో ఉన్న తలసిమియా కేంద్రాన్ని పరిశీలించి, త్వరలో సేవలు అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు దాకారపు రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, ఓరుగంటి వెంకటేశ్వర్లు,డాక్టర్ పి వెంకటరావు, రఘుకుమార్ రెడ్డి, నళిని, జమున, అరుణ, షమారహీం, శ్రీనాథ్ రెడ్డి, వేణుగోపాలరావు పాల్గొన్నారు.



విశాలాంధ్ర - కావలి: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర సమర యోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు పిలుపు నిచ్చారు. మంగళవారం కావలి టీడీపీ కార్యా లయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను భారీగా తరలి వచ్చిన టిడిపి శ్రేణుల ఆనందోత్సహాల మధ్య ఘనంగా నిర్వ హించారు. సుబ్బానాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలని, ప్రతి భారతీయుడు ఎంతో గర్వంగా జాతీయ జెండా పట్టుకుని తిరగాల్సిన సమయమని తెలిపారు.

ఓవెల్ మినర్వ పాఠశాలలో: కావలి పట్టణంలోని ఓవెల్ మినర్వ పాఠశాలలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ సురేష్ జాతీయ జెండా అవిష్కరణ చేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ యువత అందరూ ఆత్మనిర్భర భారత్ వైపు అడుగులు వేసి దేశాన్ని ప్రపంచంలో అగ్ర దేశంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, కరాటే, పిరమిడ్, యోగాస నాలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రు లను ఆకర్షించాయి. అనంతరం 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్క రించుకొని 77 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు పాఠశాల నుండి బీపీయస్ సెంటర్, శివాజీ సెంటర్, ట్రంక్ సెంటర్ మీదుగా ఎస్.బి. ఐబ్యాంక్ మీదుగా పాఠశాల వరకుతిరంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. వాహబ్, ఏ.జీ.యం వినోద్, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కావలి డిఎస్పీ ఉత్తమ సేవ అవార్డు

విశాలాంధ్ర - కావలి: 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అంబటి రాంబాబు కావలి డిఎస్పీ వెంకటరమణకు ఉత్తమ ప్రశంసాపత్రం అందజేశారు. 2022-2023 సంవత్సరంలో ప్రభుత్వ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి నందుకు, వారి విశిష్టసేవలను గుర్తించి భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రంతో డిఎస్పీని సత్కరించారు.

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

విశాలాంధ్ర - కావలి: 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అక్సా మస్జిద్ మద్రాస్సె రౌజతుల్ ఉలూమ్‌లో మంగ ళవారం జెండా ఆవిష్కరణ నిర్వహించారు. దేశంకోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమర యోధు లను ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు. మహ నీయుల త్యాగాలను చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా గులాం రసూల్, పట్టణ ఖాజీ సైద్ అహ్మద్, ముఫ్తీసుహేల్ అహ్మద్, సద్దర్ హుస్సేన్, కిర్మాని సయ్యద్, అబ్దుల్ హఫీజ్ పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో: కావలి పట్టణంలోని ఆర్డీవో కార్యా లయంలో ఆర్డీవో వి.కె.శీనా నాయక్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో ప్రగతి నివేదికను ఆయన చదివి వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ మాధవ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

డిఎస్పీ కార్యాలయంలో: కావలి పట్టణంలోని డిఎస్పీ కార్యా లయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం డిఎస్పీ వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. వారి త్యాగాలను ఎల్లప్పుడూ మననం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో: కావలి పట్టణంలోని కో-ఆపరేటివ్ కాలనీ లోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కిరణ్ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్లను ఈ సంద ర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ మొహమ్మద్ హుస్సేన్, అనూరాధ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నలంద విద్యాసంస్థలో: కావలి పట్టణం గాయత్రీ నగర్ లోని నలంద స్కూల్ లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. కావలి మండల విద్యాశాఖాధికారి బి.గోవిందయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. భారతదేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా మెలగాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.డి. మజహర్, డైరెక్టర్ లు వసీం, నలంద స్కూల్స్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

99 సారి అజయ్ రక్తదానం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖలో 77 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బ్లడ్ సెంటర్ కన్వీనర్ అయిన సిహెచ్ అజయ్ బాబు తన తండ్రి చంద్రగిరి నారాయణ జ్ఞాపకార్థం 99 సారిరక్తదానం చేశారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల మనం మరో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని, యువత ప్రతి మూడు నెలలు ఒక సారి రక్త దానం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ మెడికల్ షాప్ కన్వీనర్ మురళి క్రిష్ణ, అజయ్ బాబు ని అభినందించారు.

కమిషనర్, ఉన్నతాధికారులకు విశిష్ట సేవా అవార్డులు

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ అంబటి రాంబాబు అధికారులకు పురస్కారాలను అందించారు. కలెక్టర్ యం హరినారాయణన్ ఆధ్వర్యం లో స్థానిక పోలీసు పెరేడు మైదానంలో మంగళవారం ఉదయం జరిగిన ఈ పురస్కారాల ప్రదానం కార్యక్రమంలో జిల్లా స్థాయిలో విశిష్ట సేవలందించినందుకు నెల్లూరు నగర పాలకసంస్థ కమిషనర్ శ్రీ.వికాస్ మర్మత్, ఇంజనీరింగ్ ఎస్.ఈ. సంపత్ కుమార్ లను మినిస్టర్ అభినందించారు. నగర పాలక సంస్థ పరిధిలో విధులను అంకిత భావంతో నిర్వర్తించినందుకు ఈ.ఈ శ్రీనివాస సంజయ్, డి.సి.పి దేవీ కుమారి, రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ శేషయ్య ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఆర్థికసాయం

విశాశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల మండల పరిధిలోని బెడుసుపల్లి గ్రామానికి చెందిన మంచాల అఖిల అనే బాలిక అనారోగ్యం తో కొన్ని నెలలుగా బాధ పడు తుంది. విషయం తెలుసుకున్న జనసేన మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల మంగళ వారం ఆ బాలిక ను కలిసి జనసేన తరుపున శ్రీరామ మనోహర్ సహాయ సహ కారంతో 5 వేల రూపాయలు ఆర్థిక సహా యం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూచిన్న వయసు లోనే అఖిల వింత వ్యాధితో బాధ పడడం చాలా బాధాకరమని బాలికని దాతలు ఆదుకోవాలని కోరారు.అలాగే బాలిక కు వైద్య ఖర్చులకు సహాయం చేసిన శ్రీరామ మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్నా జనసేన, వెంకటేష్, పెంచలయ్య, కృష్ణ కుమార్, వెంకమ్మ, తిరుపతమ్మ, శ్యామ్, స్థానికులు పా ల్గొన్నారు.

150 మీటర్ల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రం లో 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో 150 మీటర్ల జాతీయ జెండా తో జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి బయలుదేరి నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై ర్యాలీ గా 'భారత్ మాతాకీ జై..' అంటూ జాతీయ గీతాలు ఆలపిస్తూ భారీ ప్రదర్శన చేపట్టి తమకున్న దేశభక్తి ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి మూలి వెంగయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి శామలమ్మ, ప్రమీల,సీపీఎం మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వపాఠశాలలు, సచివాల యాలలో, పలు రాజకీయ పార్టీల ఆఫీస్‌ల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని తహశీల్దారు కార్యాల యం, యంపిడిఓ కార్యాలయం, మండల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, పశువైద్యశాల, ఆదర్శ పాఠశాల, సచివాలయాలు, పోలీస్ స్టేషన్, కరెంట్ సబ్ స్టేషన్‌లలో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో జాతీయ జెండాను ప్రజాప్రతి నిధులు, అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విజయ్, ఎంపీడీఓ పెంచల శ్యామ్, ఎస్. ఐ వీర ప్రతాప్, ఎంఈఓ దిలీప్ కుమార్ నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఆర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం గౌరవరం లోని ఆర్.ఎస్.ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల నందు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెఫ్టినెంట్ కల్నల్ సునీల్ కుమార్, కరస్పాండెంట్ రామిరెడ్డి బాలసాకేత్ రెడ్డి, ఆర్.ఎస్.ఆర్. గ్రూప్ సంస్థల యువ ఎంట్రిప్రెన్యూర్ మహిత విచ్చేసి భారత స్వాతంత్ర్య దినోత్సవం గురించి వివరించారు. ఎన్.సి.సి. ప్రాముఖ్యతను గురించి వివరించి ప్రతిఒక్కరు ఎన్.సి.సి.లో చేరాలని విద్యార్థులను ప్రోత్సహించారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" ను అనుసరిస్తూ భారతదేశ ఐక్యతను చాటుతూ, సమైక్యతను పెంపొందించే విధంగా మా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి దేశభక్తితో త్రివర్ణ పతాకాన్ని పాఠశాలలో మాత్రమే కాకుండా ప్రతి గృహం పై కూడా ఆవిష్కరించి దేశభక్తిని చాటారని వారు తెలిపారు. ఆర్. యస్. ఆర్ విద్యాసంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆదిలక్ష్మి, రమణారెడ్డి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో పాల్గొని విద్యార్థులకు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఆదాని కృష్ణపట్నంపోర్ట్ సీఈఓ జిజేరావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజెరావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆదానీ కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో గోపాలపురం అదాని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర అనంతరం ఎన్నోవిజయాలను సాధించిందని , ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టులో 70 శాతం స్థానిక ఉద్యోగులతో ముందుకు సాగుతుందని పోర్టు అభివృద్ధికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, విజయాలను ఆయన గుర్తు చేశారు. దేశ ఆర్థిక ప్రగతి, వ్యవసాయ, ఐటీ శాస్త్ర సాంకేతిక, రంగాలతో పాటు పర్యావరణ పరిరక్షణలో మరింత ముందుకు సాగాలన్నారు. కోవిడ్ 19 నివారణకు వ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచంలో అద్భుతమైన మైలు రాయిలను దేశం సాధించిందన్నారు. చంద్రయాన్ ప్రయోగం విజయవం తం దేశ ప్రతిష్టలను మరింత పెంచిం ద న్నారు. విదేశాంగ విధానంలోనూ భారతదేశ కృషి ఎనలేని దన్నారు. పేద రికం, నిరక్ష రాస్యత, ఆరోగ్య సంర క్షణ తోపాటు ప్రతి పౌరుడు అభివృద్ధి ఫలాలను పొందే విధంగా ఉండాలన్నారు. జై జవాన్ జై కిసాన్ జై విజ్ఞాన్ అనే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం ఆదాని కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ విభాగం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆదాని విద్యామందిర్ విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతి కార్యక్ర మాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. పెరేడ్ గ్రౌండ్‌లో సీఈఓ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సి ఓ ఓ సంజయ్ కొత్త వెంకటేష్, భాస్కరన్, గణేష్ శర్మ, గంటా వేణుగోపాల్, వివిధ విభాగాల హెచ్‌ఓడిలు పాల్గొన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ భవనంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆదాని వరల్డ్ స్కూలులో ప్రిన్సిపల్ సిరియాల సత్య నారాయణ జాతీయ జెండానుఎగురవేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బ్రిటీష్ పాలన కంటే జగన్ పాలన అధ్వానం

- మాజీ మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపీ ప్రజలకు బ్రిటీష్ పాలన కంటే జగన్ పాలన అధ్వానంగా వుందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయం లో77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వీట్లు తినిపించుకొని స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ దేశాన్ని బ్రిటీష్ వారు 200 ఏళ్లు పాటించి అపార సంపదను దోచుకెళ్లారని ఆరోపించారు. ప్రజలందరూ ఏకమై స్వాతంత్ర సమర యోధుల ప్రాణ త్యాగాలతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు. అయితే ఆంధ్రరాష్ట్రంలో బ్రిటీషు పాలనకంటే అధ్వానమైన పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకి పంపించే దుర్మార్గపు పాలన సాగుతోం దన్నారు. ఏపీలో వాక్ స్వాతంత్ర్యం లేకుండా పోయిందన్నారు. త్వరలోనే ఏపీ ప్రజలకి స్వాతంత్ర్యం రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేతలు మామిడాల మధు, తిరుమలనాయుడు, ముఖ్యనే తలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలేపాటికి నాట్య మండలి వారి ఆహ్వానం

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం మొర్లవారిపాలెం గ్రామం లో శ్రీ ముందర పొట్టెమ్మ నాట్య మం డలి వారి ప్రథమ కానుక గా శ్రీ మద్విరాజ్ పోతులూరి వీర బ్రహ్మంగారి నాటకం ఈ నెల 21వ తేదీ రాత్రి ప్రదర్శించబడుతున్న నేపథ్యంలో కార్యక్రమానికి విచ్చేయాలని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ని కమిటీ వారు మంగళ వారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, మాజీ ఎంపీటీసీ మక్కి శ్రీహరి, తుమ్మలపెంట పంచాయతీ ప్రధాన కార్యదర్శి మూర్ల సురేష్ గౌడ్, సీనియర్ పార్టీ నాయకులు కమతం ప్రసాద్, ఉప్పాల మాలకొండయ్య, గ్రామస్తులు మొర్ల లక్ష్మీపతి జంపాని ప్రసాద్, జంపాని పరమేశ్వరరావు, గుడిపల్లి ప్రసాద్, గుడిపల్లి చెన్నకేశవులు మరికొంతమంది ఉన్నారు.